


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం | 24 డిసెంబరు 2025

పేజీలు 8

## ఇలాగేనా వసతి గృహ నిర్వహణ?

- కోసిగిలో బీసీ సంక్షేమ శాఖ సమీకృత వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్
- అసిస్టెంట్ బీసీ సంక్షేమశాఖ అధికారికి షోకాజ్ నోటీసు
- వార్డెన్ గోపాల్,వాచ్‌మెన్ రామయ్యల పై కఠినచర్యలకు ఆదేశం..

**కర్నూలు/కోసిగి, మేజర్‌న్యూస్‌బ్యూరో :** కోసిగి మండల కేంద్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ నిర్వహిస్తోన్న సమీకృత బాలుర వసతి గృహ నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ అట్టాడ సిరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహం నిర్వహణ ఇలానేనా అని తీవ్రంగా ప్రశ్నించారు. బిసి సంక్షేమ శాఖ అసిస్టెంట్ అధికారి శ్రీనివాసులుకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వార్డెన్‌గోపాల్, వాచ్‌మెన్ రామయ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.జిల్లా అంతటా కలియతిరుగుతున్న కలెక్టర్ సిరి మంగళవారంకోసిగి మండలంలో పర్యటించారు. వసతి గృహంలో విద్యార్థులకు భోజనం సక్రమంగా ఇవ్వడం లేదన్న ఫిర్యాదుపై ఆమె తీవ్రంగా స్పందించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అంటూ విద్యార్థులను ప్రశ్నించిన ఆమె అలా జరగ దం లేదంటూ విద్యార్థులు మూకుమ్మడిగా ఇచ్చిన సమాధానంతో ఆగ్రహానికి గురయ్యారు. చికెన్ తక్కువగా పెడుతున్నారని, అరటి పండు కూడా ఇవ్వడం లేదని, ఆదివారం రోజు అల్పాహారం ఆలస్యంగా ఇస్తారని విద్యార్థులు కలెక్టర్‌కు వివరించారు. విద్యుత్ దీపాలు, మిగతా 2లో



## సామాన్య భక్తుడికే అధిక ప్రాధాన్యత ఇవ్వండి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రామచంద్ర మోహన్

- క్షేత్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చొరవ చూపాలి
- భక్తుల సౌకర్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి
- ప్రతీ ఉద్యోగి కూడా భక్తులతో మర్యాదగా మెలగాలి
- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదు
- శివ సేవకుల స్వచ్ఛందసేవను విరివిగా వినియోగించుకోవాలి
- అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఇంజనీరింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలి
- నిర్మాణంలో పూర్తి నాణ్యతా ప్రమాణాలను పాటించాలి
- రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్
- శ్రీశైలంలో ఇంజనీరింగ్ పనులు,భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్షించిన కమిషనర్

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీకనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,సామాన్య భక్తుడికే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యాల కల్పన,క్షేత్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలను మంగళవారం సమీక్షించి పలు ఆదేశాలు ఇచ్చారు. దేవస్థానం పరిపాలన కార్యాలయ భవనంలోని సమావేశ మందిరంలో అన్ని విభాగాల అధిపతులు, పర్యవేక్షకులతో సమావేశమై పరిపాలనా అంశాలను సమీక్షించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మిగతా 2లో

## బంగ్లాదేశ్‌లో హిందువుల పై దాడులు ఆపండి

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరగడాన్ని నిరసిస్తూ విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దళ్, దుర్గా వాహిని ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కెసి కెనాల్ వినాయక దేవాలయం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించిన హిందూ సంఘాలు అక్కడ ధర్నా చేశాయి. ఈ సందర్భంగా విహెచ్‌పి దక్షిణాంధ్ర ప్రాంత అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో అధికార మార్పిడి తర్వాత జిహాదీ కార్యకలాపాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ దేవాలయాలు, వ్యాపార కేంద్రాలు, మహిళలు, అక్కడి మిగతా 2లో

- హిందువుల పై అమానుషంగా దాడులకు నిరసనగా ర్యాలీ
- ఇది మత సమస్య కాదు..మానవత్వ సమస్య అన్న విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షుడు సాయిరెడ్డి



## గిరిజనులకు స్వయం ఉపాధి కల్పిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- నెమళ్లకుంటలో త్వరలో అగరబత్తుల తయారీ,పేపర్ ప్లేట్లు ఉత్పత్తి చేయుటకు తోడ్పాటు అందిస్తాం
- మౌళిక సదుపాయాల కల్పనతో పాటు గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తాం
- గిరిజనుల జీవనశైలిలో మార్పు తీసుకొచ్చేందుకు కావాల్సిన చర్యలు చేపడతాం
- 44 గిరిజన కుటుంబాలకు వంటగ్యాస్‌లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా
- నెమళ్లకుంట దత్తత గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

2లో

## నేర నివారణే ప్రథమ లక్ష్యంగా పని చేయాలి

- రౌడీషీటర్ల లొకేషన్లను జియోట్యాగింగ్ చేయాలి
- ఉద్యోగాల పేరుతో మోసాలు,ల్యాండ్ మాఫియా చేసే వారి పై కేసులు నమోదు చేయాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నేర నివారణే లక్ష్యంగా పని చేయాలని, రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి వారి లొకేషన్లను జియో ట్యాగింగ్ చేయాలని జిల్లాలోని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించి పోలీసు అదికారులతో మిగతా 2లో



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

# ఇలాగేనా వసతి గృహ నిర్వహణ?

(మొదటి పేజీ తరువాయి)



ఫ్యాన్‌లు కూడా సక్రమంగా లేవని, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉంటాయని కూడా విద్యార్థులు కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. డార్మిటరీ తలుపులు, కిటికీలు ఊడిపోయే పరిస్థితుల్లో ఉన్నాయంటూ వాటిని ఆమెకు చూపించారు. వాచ్‌మెన్ తమ పట్ల చాలా దురుసుగా ప్రవర్తిస్తాడని వారు ఫిర్యాదు చేశారు. విద్యార్థులు ఫిర్యాదులను విన్న ఆమె హాస్టల్ అంతా కలియతిరిగి అంతా వాస్తవమేనని గుర్తించారు. బిసి సంక్షేమ అధికారితో అక్కడి నుండే ఫోన్‌లో మాట్లాడిన కలెక్టర్ వారం రోజుల్లో వసతి గృహంలో సమస్యలన్ని పరిష్కరించి వాటి ఫోటోలను తనకు పంపించాలని ఆదేశించారు. వంట సిబ్బందిపై కూడా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అరటి పండు ఎందుకు ఇవ్వడం లేదని, చికెన్ కొద్దిగానే ఎందుకు పెడుతున్నారని ఆమె ప్రశ్నించారు. వార్డెన్ గోపాల్‌ను ఇక్కడి నుండి పంపించేయాలని, వాచ్‌మెన్ రామయ్యను ఉద్యోగం నుండి తొలగించాలని బిసి సంక్షేమ అధికారిని కలెక్టర్ సిరి ఆదేశించారు. క లెక్టర్ వెంట డిపిఓ భాస్కర్, కోసిగి తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఓ మహబూబ్‌బాషా తదితరులు ఉన్నారు.

# నేర నివారణే ప్రథమ లక్ష్యంగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)



ప్రశంసపత్రాలు అందచేస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

మాట్లాడారు. సంవత్సరాంతం (ఇయర్ ఎండింగ్) వస్తున్నందున రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. జనవరి నుంచి ప్రతి రౌడీషీటర్‌ను, సస్పెక్ట్ షీట్స్‌ను మొత్తం సమాచారం సిసిటీఎన్ఎస్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తూ ఎక్కువ కేసులు నమోదై ఉన్న వారిపై జిల్లా బహిష్కరణ, పీడి యాక్ట్‌లు నమోదు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఉద్యోగాల పేరుతో మోసాలు, ల్యాండ్‌మాఫియా చేసే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. సమస్యలు లేకుండా ఉన్న రౌడీషీటర్లను బాగా రివ్యూ చేయాలన్నారు. ప్రాపర్టీ, దొంగతనాల కేసులను ఛేధించి బాధితులకున్యాయంచేయాలన్నారు. మహిళలపై నేరాలు జరుగకుండా నేర నివారణే ప్రథమ లక్ష్యంగా పనిచేయాలన్నారు. గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, హేమలత, భార్గవి, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# మండలస్థాయి శిక్షణా కార్యక్రమం



శిక్షణా కార్యక్రమం దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్, న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంనందు ఎంపిడిఒ నాగరాజు ఆధ్వర్యంలో పంచాయితీ సెక్రెటరీలు, వి.ఆర్.ఒలు, సచివాలయ సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ 25,26 కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయితీలు ఎంత ఆదాయాల వనరుల పెంపుకు పాటించాల్సిన సాంకేతిక వ్యూహాల గురించి ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

# సామాన్య భక్తుడికే అధిక ప్రాధాన్యత ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికబద్దంగా చేపట్టాలన్నారు. ముఖ్యంగా సామాన్య భక్తులకు సదుపాయల కల్పనకై చేపట్టవలసిన అన్ని చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. సామాన్య భక్తుడికి అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా ఆలయ నిర్వహణ ఉండాలన్నారు. క్షేత్రానికి విచ్చేసే ప్రతీ భక్తుడు సంపూర్ణంగా తన యాత్ర ఫలవంతమైందనే తృప్తి కల్పించాల్సిన బాధ్యత దేవస్థానం సిబ్బంది,అధికారులపై ఉందన్నారు.భక్తుల మనోభావాలను,వారి విశ్వాసాలను గౌరవిస్తుండాలన్నారు.తాత్కాలిక క్యూ కాంప్లెక్సు నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.మూడు మాసాలలోగా నిర్మాణ ప్రక్రియ ప్రారంభమయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.రాబోవు 30 సంవత్సరాలలో పెరిగే రద్దీని దృష్టిలో ఉంచుకుని శాశ్వత క్యూ కాంప్లెక్సు నిర్మాణ ప్రణాళిక ఉండాలన్నారు.ఆలయ ముందుభాగంలో గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు గల ప్రధానవీధి సుందరీకరణకు,ప్రధానవీధిలో సాలుమండపాల నిర్మాణానికి సంబంధించి కొన్ని సూచనలు చేశారు.వాటి నిర్మాణం కొరకువెంటనే చర్యలను ప్రారంభించాలన్నారు. సామాన్య భక్తులకు వసతి కల్పించేందుకు గణేశసదనం వద్ద మరో సత్రనిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ఏటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో విచ్చేసే శివదీక్షా భక్తుల సౌకర్యార్థం శివదీక్షా శిబిరాలలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.అనంతరం ప్రధానాలయంలోని ప్రాచీన కట్టడాలను పరిశీలించారు. ఆలయంలోని నందిమండపం, వృద్ధమల్లికార్జునస్వామి ఆలయ ముఖమండపం,అమ్మవారి ఆలయ ప్రవేశద్వారమండపం పరిశీలించారు.అవసరమైతే వీటికి తగు మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలగకుండా ఈ మరమ్మతులు ఉండాలన్నారు. అమ్మవారి ఆలయంలో ఉత్తరం వైపున నిర్మించతలపెట్టిన ప్రాకార మండపం పనులు త్వరితంగా పూర్తి చేయాలన్నారు.ఆలయ మహాద్వారం ముందు ప్రస్తుతం ఉన్న రేకుల పైకప్పుస్థానంలో రాతి మండప నిర్మాణానికి ప్రతిపాదనలను రూపొందించాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగాను మరియు క్షేత్రసుందరీకరణకు క్షేత్రంలో విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. అన్న ప్రసాద వితరణ, గో సంరక్షణ, పరిపాలనా,ఆడిట్,అకౌంట్స్, ప్రసాదాలు,పారిశుద్ధ్యం మొదలైన అంశాలపై కమిషనర్ ఆరా తీశారు.స్వచ్ఛందసేవకులు ఆలయంలో ఆయా సేవలు అందించేందుకు దేవస్థాన వెబ్‌సైట్ నందు నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయాన్ని మరింతగా విస్తృత పరచాలన్నారు.శివసేవకుల స్వచ్ఛందసేవలను వినియోగించుకోవడం వలన భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేవీలు కలుగుతుందన్నారు.ఆలయంలో క్యూలైన్ల నిర్వహణ, క్యూ కాంప్లెక్సులో దర్శనం కోసం వేచి వున్న భక్తులకు మంచినీటి సరఫరా,అల్పాహార అందజేయుట, అన్నప్రసాదవితరణ మొదలైన3 చోట్ల శివసేవకుల సేవను వినియోగించుకోవాలన్నారు. స్వచ్ఛంద సేవకు వచ్చే శివసేవకులకు శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుండాలన్నారు. దేవస్థానంలో ప్రతి ఉద్యోగి కూడా నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఉద్యోగులు బాధ్యతాహితంగా విధులు నిర్వర్తిస్తూ జవాబుదారీతనాన్ని పెంపొందించుకోవాలన్నారు. పాలనాపరంగా పూర్తి పారదర్శకతను కలిగి ఉండాలన్నారు.భక్తులు ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయాన్ని వినియోగించుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఈవో యం.శ్రీనివాసరావు,దేవదాయశాఖ చీఫ్ ఇంజనీరు జి.వి.ఆర్. శేఖర్, దేవదాయశాఖ స్థపతి పి. పరమేశ్వరప్ప,దేవదాయశాఖ శిల్పవిభాగపు సలహాదారు ఎస్. సుందర్‌రాజన్,దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

మైనారిటీలు ఆస్తులపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ప్రభుత్వంలోని హిందూ ఉద్యోగులు, జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని జిహాదీలు దాడులు చేస్తున్నారని ఆయన అన్నారు. హిందువులపై అమానుషంగా దాడులు చేయడాన్ని ఆయన ఖండించారు. ఒక హిందూ యువకుడిని దారుణంగా హత్య చేసిన ఘటన సోషియల్ మీడియాలో వస్తోందని, అది చాలా అమానుషమని, చూస్తుంటే ఒళ్లు గగుర్పాటుకు గురవుతోందని ఆయన చెప్పారు. దేశ విభజన సమయంలో బంగ్లాదేశ్‌లో 30శాతం ఉన్న హిందువుల సంఖ్య ఇప్పుడు అక్కడ 8శాతానికి తగ్గిపోవడం చూస్తుంటే అక్కడ హిందువులపై ఎంత వివక్ష ఉందో అర్థం అవుతోందని సాయిరెడ్డి అన్నారు. విహెచ్‌పి రాష్ట్ర కార్యదర్శి పర్రె కోటేశ్వరరావు మాట్లాడుతూ గత వారం మేమన్సింగ్ జిల్లా భాలూకా ప్రాంతంలో జరిగిన సంఘటన మొత్తం మానవత్వాన్ని సిగ్గుపడేలా చేసిందన్నారు. సాధారణ హిందూ కార్మికుడు దీపు చంద్రదాస్ దైవనింద చేశాడనే తప్పుడు ఆరోపణ చేసి జిహాదీ మూకలు అతన్ని క్రూరంగా కొట్టి, హింసించి, హత్య చేశారని ఆయన చెప్పారు. కేవలం బంగ్లాదేశ్‌లోని హిందువుల్లో భయాందోళనలు సృష్టించేందుకే ఇలాంటి ఘాతుకానికి పాల్పడ్డారని ఆయన అన్నారు. దీపు చంద్రదాస్ మృతదేహాన్ని చెట్టుకు కట్టి పెట్రోల్ పోసి తగులబెట్టారని, ఈ వీడియోను సోషియల్ మీడియాలో ప్రసారం చేశారని ఆయన చెప్పారు. మొత్తం ఘటన పోలీసుల ముందే జరిగినా ఎవరూ అడ్డుకోలేదని ఆయన చెప్పారు. కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు టి.సి.మద్దిలేటి, మాళిగి భానుప్రకాశ్, తూముకుంట ప్రతాపరెడ్డి, సందడి మహేశ్వర్, గూడా సుబ్రమణ్యం, గోరంట్ల రమణ తదితరులు మాట్లాడుతూ వందలాది మంది హిందుస్తానీలు ప్రాణ త్యాగం చేసి, లక్షలాది మంది భారత సైనికుల పోరాట ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటు అయ్యిందన్న విషయాన్ని విస్మరించిన కొందరు బంగ్లాదేశీయులు డీప్ స్టేట్ కుట్రలో భాగంగా మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని చెప్పారు. బంగ్లాదేశ్ యువత మతి,గతి మరిచి ప్రవ ర్తిసున్నదని, అక్కడి ప్రభుత్వ మౌనం వారిని మరింత రెచ్చగొడుతోందని వారు చెప్పారు. హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని, భారత్‌లోని అక్రమ చొరబాటును ఆపాలని వారు డిమాండ్ చేశారు. అంతర్జాతీయ సమాజం బంగ్లాదేశ్‌లో జరుగుతున్న దారులపై జోక్యం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాతృశక్తి, రాష్ట్ర సేవికా సమితి, భాజపా, హిందూ చైతన్య వేదిక తదితర సంస్థలు పాల్గొన్నాయి.

# గిరిజనులకు స్వయం ఉపాధి కల్పిస్తాం

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గిరిజనుల అభివృద్ధి, జీవన శైలిలో మార్పు తెచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలియజేశారు. మండల పరిధిలోని జిసి పాలెం మజరా గ్రామమైన నెమళ్లకుంట చెంచుగూడెంను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా దత్తత తీసుకున్న విషయం పాఠకులకు విధితమే. అందులో భాగంగానే మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గిరిజన గూడెంను సందర్శించారు. ఆమె రాక సందర్భంగా జిసి పాలెం ఉప సర్పంచు కంచెర్ల చిన్నలింగా రెడ్డి ఆధ్వర్యంలో డప్పుల ద్వారా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను ఘనంగా గ్రామంలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాన్ని దత్తత తీసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. గత ంలో గ్రామాన్ని సందర్శించినప్పుడు గ్రామంలోని పురాతన పెద్దమ్మ దేవాలయం పునఃనిర్మాణం చేపట్టాలని గిరిజనులు తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. నేను అంగీకరించి నవీకరణ చేసినటువంటి పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని ఈరోజు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 సర్వే ద్వారా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కొన్ని గ్రామాలు లేదా కొన్ని కుటుంబాలను దత్తత తీసుకోవాలని నిర్ణయించడం ద్వారా నేడు బండిఆత్మకూరు మండలంలోని నెమళ్లకుంట గిరిజన గ్రామాన్ని దత్తత తీసుకున్నానని అన్నారు. గ్రామంలోని ప్రజలందరికి మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తూ గిరిజన జీవన శైలిలో మార్పులు తీసుకొచ్చేందుకు, వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు అడుగులు వేస్తున్నామని అన్నారు. జిల్లాలో దాదాపు 129 గ్రామాల్లో నవోదయం 2.2 అనే కార్యక్రమం ద్వారా సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. గిరిజనుల జీవన శైలిలో మార్పులు రావడమే కాకుండా వారి పిల్లలు విద్య, ఉద్యోగం రంగాలలో అభివృద్ధి చెందేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని



గిరిజనులకు ఉచిత గ్యాస్‌లు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

అన్నారు. నంద్యాల జిల్లాలో దాదాపు 6 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని ఆశ్చర్యం ఏమిటంటే నెమళ్లకుంట గ్రామంలో గిరిజనులకు ఏ ఒక్కరికి గ్యాస్ కనెక్షన్ లేదని ఆశ్చర్యానికి గురయ్యానని అన్నారు. కేంద్ర, రాష్ట్రాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉజ్వల పథకంలో భాగంగా 44 గిరిజన కుటుంబాలకు ఉచిత వంట గ్యాస్ కనెక్షన్లను ఇవ్వడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా గ్యాస్‌ను ఎలా వెలిగించాలో, ఎలా ఆఫ్ చేయాలి అనే వాటిపై గిరిజనులకు సంబంధిత అధికారులచే చూపించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సమీపంలోని ఎలిమెంటరీ స్కూల్, అంగన్‌వాడీ సెంటర్ ఒకే గదిలో నిర్వహించడం చూసి అంగన్‌వాడీ సెంటర్ నూతన భవనాన్ని నిర్మించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. వారికి వంట గది ఏర్పాటు చేస్తామని తెలిపారు. గిరిజనులు గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంటన్, పింఛన్లు, రేషన్ కార్డులు ఇప్పించాలని కలెక్టర్‌ను కోరగా తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ గూడెంలోని వీధులన్నీ కలియతిరిగారు. ఆమె వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి రవికుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, తహశీల్దార్ పద్మావతమ్మ, ఎంపీడీఓ గాయత్రీ, హౌసింగ్ ఏఈ వాసుదేవుడు, పిఆర్ఏఈ వెంకటరాముడు, మెడికల్ ఆఫీసర్ దినేష్, ఐటిడిఏ సూపర్‌వైజర్ రమాదేవి, ఏపీఓ వసుధ, విఆర్ఓ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సొంతంగా నిధులు సమకూర్చుకోవాలి.. డిపిఓ అన్వరా బేగం



మాట్లాడుతున్న దృశ్యం

**మిడుతూరు మేజర్ న్యూస్:** గ్రామాల అభివద్ధికి అవసరమయ్యే నిధులను సాధించుకునే విధంగా పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ డిజిటల్ అసిస్టెంట్లు వెల్ఫేర్ అసిస్టెంట్లుల తో ఎంపీడీవో స్థానిక కార్యాలయంలో స్వమిత్ర మీటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు అభివృద్ధి అధికారి బేగం పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీలో సొంతంగా నిధులు సమకూర్చుకోవాలని ఆత్మకూరు అభివృద్ధి అధికారి అన్వర్ బేగం అన్నారు మరోవైపు ఇక రాష్ట్రంలో అయితే ఆర్థిక సంఘం నిధులు సైతం క్రమం తప్పకుండా మంజూరు చేయాల్సి ఉంటుంది. ఇవి గ్రామపంచాయతీ జనాభా ప్రాతిపదికన ఇస్తారు. దీనికి బదులుగా సర్కార్? మల్టీపర్పస్? వర్కర్లకు వేతనాలు, విద్యుత్తు బిల్లులు చెల్లిస్తోంది. ఈ నిధులతో గ్రామ పంచాయతీల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉందని అన్నారు. పన్నులు, సాధారణ నిధులు గ్రామ పంచాయతీ పరిధిలో రకరకాల పన్నులు వసూలు చేస్తారు. ఇంటి, గృహ నిర్మాణ అనుమతుల కోసం చెల్లించే పన్నులు, కుళాయి బిల్లులు, ఆస్తి మార్పిడి, దాతల నుంచి అందే దీని పరిధిలోకే వస్తాయి. పంచాయతీలు సొంతంగా సమాకూర్చుకునే వాటిని సాధారణ నిధుల కింద గుర్తించాలని అధికారుల సమావేశంలో అన్నారు ఈ నిధులు పెంచుకోవడానికి పంచాయతీలు ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేయాల్సి ఉంటుందిని ఈఓ ఆర్ డి సంజన్న, అన్నారు ఎంపీడీ వో దశరథరామయ్య పంచాయతి కార్యదర్శి సుంకన్న సర్వే రాంబాబు వీఆర్వో రహీం, డిజిటల్ అసిస్టెంట్ పనింద్ర ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఖలీల్ శిక్షణ ఇచ్చారు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ డిజిటల్ అసిస్టెంట్స్‌సిబ్బంది పాల్గొన్నారు.

# పది విద్యార్థులు కష్టంతో కాదు.. ఇష్టంతో కష్టపడి చదవాలి

- **జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి**
- **పది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలి**
- **పరీక్షలంటే భయం వీడి ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి**



మాట్లాడుతున్న జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి చింతామణి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పది విద్యార్థులు చదవడం అంటే కష్టం అనుకోకుండా ఇష్టంతో కష్టపడి చదివితే పది పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించవచ్చని జిల్లా సాంఘీక సంక్షేమ సాదికారిత అధికారి చింతామణి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతిగృహంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ కార్యక్రమాన్ని ఆత్మకూరు తాలూకా సాంఘీక సంక్షేమ అధికారి బి. అంకన్న ఆద్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా అధికారి చింతామణి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పది విద్యార్థులు మొదటగా పరీక్షలు అంటే భయం వీడాలని, పట్టుదలతో కష్టపడి చదివితే సాధించనిదంటూ ఏమి లేదన్నారు. పరీక్షల పట్ల భయం వీడి ఆత్మస్థైర్యంతో చదవాలని అన్నారు. వసతి గృహంలోని విద్యార్థులంతా బడుగు బలహీన, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులేనని ప్రభుత్వం వారికి నాణ్యమైన విద్యనందించాలనే సంకల్పంతో వసతిగృహాల ద్వారా ఆహార వసతిని కూడా కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోని చదువులో సత్తా చాటాలని అన్నారు. చదువుతోనే ఉజ్వలభవిషత్ ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకొని కన్నవారికి చదువుతున్న పాఠశాల, వసతిగృహాలకు పేరు ప్రతిష్టతలు తేవాలని కోరారు. వార్డెన్‌లు కూడా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించి వారికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించి 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారులు సుధా రాణి,అనితమ్మ,బి.రాజు, విజయ్ , మహేష్, రాజారావు, రవి, ఆత్మకూరు వసతిగృహం విద్యార్థులతో పాటు పగిడ్యాల, మిడ్తూరు, జూపాడుబంగ్లా, పాములపాడు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఆశయంతో ఆడితే విజయం సొంతం – బి.సి రాజారెడ్డి

- **ముగిసిన జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు**



మెమొంటోలు అందజేస్తున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** గెలవాలని అహంతో కాకుండా ఆశయంతో ఆడితే తప్పక విజయం సొంతం అవుతుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి తెలిపారు. కీ.శే. బాలతిమ్మారెడ్డి జ్ఞాపకార్థం బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. షటిల్ టోర్నమెంట్ మంగళవారంనాటితో ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 105 టీములు పాల్గొనగా మూడు రోజులపాటు ఈ పోటీలు హోరాహోరీగా జరిగాయి. 60+, 40+, ఒపెన్ క్యాటగిరి పోటీలను నిర్వహించారు. సోమవారంనాడు ఆయా విభాగాలకు సంబంధించి ఫైలన్ పోటీలను నిర్వహించడం జరిగింది. విజేతలుగా నిలిచిన వారికి బి.సి రాజారెడ్డి చేతులమీదుగా నగదు ప్రోత్సాహక బహుమతులు, మెమెంటోలను అందజేశారు. బి.సి రాజారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు కీ.శే. బాలతిమ్మారెడ్డికి షటిల్ క్రీడా ఎంతో ఇష్టమని ఆయన జ్ఞాపకార్థం షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ జిల్లాస్థాయిలో బనగానపల్లె పట్టణంలో నిర్వహించడం తనకు ఆనందంగా ఉందన్నారు. ఈ టోర్న మెంట్‌లో 105 టీములు పాల్గొన్నాయని ప్రతి ఒక్కరూ చాకచక్యంగా ఆడారని నేనే గెలవాలన్న అహంతో కాకుండా ఆశయంతో ఆడితే తప్పక విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అల్తాఫ్ హుసేన్, భానుముక్కల సొసైటీ ఛైర్మెన్ కలాం, డాక్టర్‌రాఘవేంద్రరావు, బొబ్బల మద్దిలేటి రెడ్డి, విష్ణువర్థన్ రెడ్డి, మోయిన్, శంకరయ్య, డాక్టర్ బిచ్చయ్య, సుబ్రమణ్యం, మధు పాల్గొన్నారు.

# సజావుగా మండల సర్వసభ్య సమావేశం

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన దొర్నిపాడులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి హరినాథ రెడ్డి, ఎంపిడిఒ సావిత్రీల ఆధ్వర్యంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం మండలస్థాయి అధికారులు గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు శాఖల పురోగతిపై ఆయా శాఖలు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. విద్యుత్‌శాఖ ఎ.ఈ రామ్మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సోలార్‌ను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అలాగే పశుసంవర్థకశాఖ తరపున డాక్టర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పెయదూడల పథకం అమలు చేయడం జరుగుతుందని ఈ పథకం ద్వారా పేయదూడల అభివృద్ధికై గేదెలకు సూదులు వేయడం ద్వార 90శాతం ఆడ దూడలు పుడతాయని ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. అనంతరం ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ పథకంపై ఎపిఒ మాట్లాడుతూ మండలానికి 1లక్షా30వేల పనిదినాలు ఉండగా 1లక్ష పనినిదాలు ఇప్పటికే పూర్తి చేశామని మిగిలిన 30వేల పనిదినాలు జనవరి నుండి ప్రారంభించి పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. అనంతరం కొండాపురం గ్రామ సర్పంచ్ పైడెల మాధవి లత మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ల వేతనాల విషయంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామాల అభివృద్ధి చేస్తున్నామన్న ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు ఇంత వరకు నిధులు ఇవ్వడం లేదని గ్రీన్ అంబాసిడర్ల జీతాలు కూడా పంచాయితీపై భారం మోపుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత వరకు చేసిన పనులకు బిల్లులు రాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జెడ్‌పిటిసి శంకుతల రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ కాలనీలోని రస్తా విషయం పోలీసు అధికారుల సహాయంతో సమస్యను పరిష్కరించాలని ఆమె కోరారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టి గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అమర్నాథ రెడ్డి, జెడ్‌పిటిసి శంకుతలా రెడ్డి, ఎంపిడిఒ సావిత్రి, డిప్యూటీ ఎంపిడిఒ చంద్రమౌళి, తహశీల్దార్ సుభద్ర, ఎస్.ఐ జి. శ్రీకాంత్, పి.ఆర్.ఎ.ఒ సుధాకర్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎ.ఈ సుప్రియ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ, ప్రాథమిక వైద్య కేంద్రం డాక్టర్ రూహుల్లా ఖాన్, విద్యుత్ ఎ.ఈ రామ్మోహన్, మండల విద్యాశాఖ అధికారులు మనోహర్ రెడ్డి, రామచంద్రయ్య, పశువైద్యాధికారి శ్రీనివాస రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాతృవందన యోజన పథకం పై అవగాహన



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** ప్రధాన మంత్రి మాతృవందన యోజన పథకంపై గర్భవతులకు అవగాహన కల్పించాలని కృష్ణగిరి మండల ప్రత్యేక అధికారి ఐసిడిఎస్ పిడి విజయ పేర్కొన్నారు. కృష్ణగిరి అంగన్‌వాడీ కేంద్రంలో అమె మాట్లాడుతూ పిఎంఎంవివై కింద కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.11వేల ఆర్థిక సహాయాన్ని గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఈఓ రాజేశ్వరీ,డిసి.బాలు,సిడిపిఓ పి.లుక్,కంబాలపాడు సూపర్‌వైజర్ సుగునమ్మ,కృష్ణగిరి సూపర్‌వైజర్ సునీతమ్మ,బి.సి సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసన



నిరసన ప్రదర్శన చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులు, మారణ హోమానికి నిరసనగా ఆళ్లగడ్డ పట్టణంలో మంగళవారం రాత్రి హిందూ సంఘాల వారు నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. విశ్వహిందూ పరిషత్తు, గణేష్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించి హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాదులు నీలకంఠేశ్వరం, బోరెడ్డి లక్ష్మిరెడ్డి, నాగమల్లేశ్వర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు నిచ్చెనమెట్ల రామయ్య ,గంగన్న ఇతర ఆళ్లగడ్డ హిందూ సోదరులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు ఆదాయ మార్గాలు పెంచుకోవడంపై శిక్షణ



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీలకు సొంత ఆదాయ మార్గాలు పెంచుకోవడంపై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి నూర్జహాన్, ఉప మండల అభివృద్ధి అధికారి సరళలు వీఆర్వోలకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లకు శిక్షణ ఇచ్చారు.

# కొన్న ప్రతి వస్తువుపై రశీదు తీసుకోవాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** వినియోగదారులు కొన్న ప్రతి వస్తువుపై తప్పనిసరిగా వాటికి సంబంధించిన బిల్లులు, రశీదులను తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తెలిపారు. మంగవారం మండలంలోని ముసలిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వినియోగదారుల జాతీయ హక్కుల వారోత్సవాల్లో భాగంగా వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షుడు గొల్లు ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు వినియోగదారుల చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసపూరిత ప్రకటనలు, డిజిటల్ మోసాలు, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటి జోలికి వెళ్లొద్దని సూచించారు. కొన్న వస్తువులపై బిల్లు ఉంటే ఏదైనా వస్తువు డ్యామేజ్ జరిగినట్లు అయితే వినియోగదారుల ఫోరంలో నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. బిల్లు లేకుండా ఏ వస్తువు కొనరాదని సూచించారు. అనంతరం కరపత్రాలతో పాటు మేలు కొలుపు మాస పత్రికను ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విజయకుమారి, తులసి రెడ్డి, గురుస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఉన్న వాటిని వెంటనే పూర్తి చేస్తాం



రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్షిస్తున్న డీఆర్వో రామునాయక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పెండింగ్ ఉన్న ఫార్మ్‌ను వేగవంతంగా పరిష్కరించి స్వచ్చమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని డీఆర్వో రామునాయక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్‌లో ఓటర్ల జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డీఆర్వో సమావేశం అయ్యారు. ఈసమావేశంలో బీఎస్పీ పార్టీ ప్రతినిధి శ్రీనివాసులు, అమ్‌అద్మీపార్టీ ప్రతినిధి ప్రదీప్, సీపీఐ పార్టీ ప్రతినిధి నరసింహులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, టీడీపీ తరపున నరేంద్రకుమార్‌రెడ్డి, వైసీపీ తరపున సాయిరాంరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫారం 6,7,8లను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటర్ల జాబితాలో ఒకరి ఫోటోకు బదులు మరొకరి ఫోటోలు, ఇతర ఇబ్బందులు ఉన్న వాటిని జనవరి 10లోపు సవరించాలని రాష్ట్ర ఎన్నిక సంఘం ఆదేశించడం జరిగిందన్నారు. ఎన్నికలలో ఈవీఎం మిషన్లకు బదులుగా బ్యాలెట్ పేపర్లను ఏర్పాటు చేయాలని, బిఎల్ఓలు ఫీల్డ్ విజిట్ జరిపేలా చూడాలని ప్రజాప్రతినిధులు కోరారు.

# అన్నదాతకు విద్యార్థుల 'వందనం'

- మురిపించిన 'చిన్నారి' రైతన్నలు - ఆకట్టుకున్న విద్యార్థుల రైతు వేషధారణ
- నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా కిసాన్ దివస్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** దేశానికి వెన్నెముక అయినరైతు ప్రాముఖ్యతను చాటుతూ నంద్యాలలోని నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 'జాతీయ రైతు దినోత్సవం' (కిసాన్ దివస్) వేడుకలను సోమవారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతుల వేషధారణలో హాజరై సందడి చేశారు. చిన్నారి రైతులు నాగలి పట్టి, తలపాగా చుట్టి అచ్చం రైతన్నల్లా కనిపిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మోమీన్ ఫరాయ తుల్లా మాట్లాడుతూ.. సమాజానికి అన్నం పెట్టే రైతు గొప్పతనాన్ని విద్యార్థులకు చిన్ననాటి నుంచే తెలియ జేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. శ్రమ విలువను, రైతు పడే కష్టాన్ని పిల్లలు గుర్తించినప్పుడే వారిలో సామాజిక బాధ్యత పెరుగుతుందన్నారు. విద్యార్థులను రైతు వేషధారణలో పంపిన తల్లిదండ్రులకు, కార్యక్రమ నిర్వహణలో కృషి చేసిన ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## కూటమి ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమానికి కట్టుబడి ఉంది

**:- మంత్రి టీజీ భరత్ :- అడ్వకేట్స్ క్యాలెండర్-2026 విడుదల చేసిన మంత్రి**



మంత్రి టీజీ భరత్‌కు స్వీట్స్‌ను అందచేస్తున్న జిపి బాలాజీ

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** న్యాయవాదుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అన్నారు. మంగళవారం ఏపిఐఐసి ప్రధాన కార్యాలయంలో అడ్వకేట్స్ క్యాలెండర్-2026ను మంత్రి టీజీ భరత్ విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది(జిపి) బాలాజీ యలమంచి రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికలు-2026 గురించి మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. న్యాయవాదులందరిని ఏకతాటిపైకి తెచ్చి ఎన్నికల్లో ఘనవిజయం సాధించే దిశగా బాలాజీ రూపొందించిన ప్రణాళికను మంత్రికి వివరించారు. అలాగే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని, చైర్మన్ పీఠాన్ని అధిష్టించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ చొరవను మంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ నాయకత్వానికి, న్యాయవాద విభాగానికి మధ్య పూర్తి స్థాయి సమన్వయం ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. బార్ కౌన్సిల్‌లో సమర్ధవంతమైన నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని మంత్రి టీజీ భరత్ పునరుద్ఘాటించారు.

## జాతీయ స్థాయి ఉషు పోటీలకు జిల్లా క్రీడాకారులు



క్రీడాకారులను అభినందిస్తున్న రాజ్యసభ్య మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 24నుండి 30వ తేదీ వరకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరగబోయే 9వ జాతీయ స్థాయి ఫెడరేషన్ కప్ పోటీలకు కర్నూలు జిల్లా నుండి 6మంది క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా సంఘం కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం రాజ్యసభ్య మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ తన కార్యాలయంలో జిల్లా క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు టీజీవి, టీజీబి సంస్థలు ముందుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉషూ మాస్టర్లు శ్రీనివాసులు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మండల మైనారిటీ అధ్యక్షుడిగా ముల్లా మోయిన్ నియామకం



రాష్ట్ర ముఖ్యమంత్రిని సత్కరిస్తున్న ముల్లా మోయిన్

**హొళగుంద,మేజర్‌న్యూస్:** హొళగుంద మండల టీడీపీ ముస్లీం మైనారిటీ అధ్యక్షుడిగా ముల్లా మోయిన్‌ను ఆ పార్టీ నియామకం చేసింది. మోయిన్ 2014 నుండి తెలుగుదేశం పార్టీ కోసం ఆహర్నిశలుగా కృషి చేసి పార్టీ బలోపేతం చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. పార్టీ సిబిఎన్ ఆర్మీగా ఉన్న మోయిన్‌ను పార్టీ గుర్తించి ముస్లీం మైనారిటీ అధ్యక్షుడిగా పదవి కల్పించడంతో సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ నన్ను గుర్తించి పదవిని కట్టబెట్టినందుకు పార్టీ కోసం ఎనలేని సేవలను అందిస్తానని చెప్పారు. నాకు పదవి రావడానికి సహకరించిన ఆలూరు ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఆర్‌జెడి

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆర్‌జెడి సామ్యుల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు ఎలాంటి భోజనాన్ని అందిస్తున్నారనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే 10వ తరగతి విద్యార్థుల 100 రోజుల యాక్షన్ ప్లాన్‌పై ఉపాధ్యాయులను అడిగి వివరాలు సేకరించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు బోధించాలని ఆర్‌జెడి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఈఓ శంకరప్రసాద్, వెంకటరామి రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు బ్రాహ్మం నాయక్, నాగబ్రహ్మయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

- మాదక ద్రవ్యాలు వద్దు ఉజ్వల భవిష్యత్తు ముద్దు
- ఈగల్ టీం ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో అంటూ పట్టణంలో వినూత్న కార్యక్రమం
- డ్రగ్స్ కు వ్యతిరేకంగా 1500 మంది విద్యార్థులచే భారీ ఎత్తున ర్యాలీ




**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ఆత్మకూరు సబ్ డివిజన్ డీఎస్పీ , నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఈగల్ టీం జిల్లా ఎస్సై సుజిత్ లు విద్యార్థులకుసూచించారు. మంగళవారంనందికొట్కూరు పట్టణంలో ఈగల్ టీం ఐ.జి ఏకే. రవికృష్ణ సూచన మేరకు జిల్లా ఈగల్ టీం ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో అంటూ స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల నుండి స్థానిక పటేల్ సెంటర్ వరకు పురవీధుల గుండా డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్లే కార్డులు చేత పట్టుకొని విద్యార్థులు చేసిన నినాదాలు పట్టణంలో హెూరెత్తించాయి. డ్రగ్స్ వద్దు బ్రో ర్యాలీకి ముఖ్య అతిథిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆత్మకూరు సబ్ డివిజన్ డి.ఎస్.పి.రామాంజినాయక్ , పట్టణ ,రూరల్, ఎక్సైజ్ సీఐలు ప్రవీణ్ కుమార్‌రెడ్డి,సుబ్రహ్మణ్యం,రామాంజనేయులు నాయక్ పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు. డ్రగ్స్ వద్దు బ్రో అంటూ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన ర్యాలీలో నందికొట్కూరుఎమ్మెల్యేగిత్తజయసూర్య,ఆత్మకూరు డి.ఎస్.పిరామాంజి నాయక్, రూరల్‌సీఐ సుబ్రహ్మణ్యం, ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు నాయక్, ఈగల్ టీం ఎస్ఐ సుజిత్ , మున్సిపల్ కమిషనర్ బేబీ డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్నలు పాల్గొన్నారు. స్థానిక పటేల్ సెంటర్ లో మానవ హారంగా ఏర్పడి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు , ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాదక ద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు వద్దు ఉజ్వల భవిష్యత్తు ముద్దు అంటూ యువత మరియు విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థుల ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తమై జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. డ్రగ్స్ రహిత సమాజం సంక్షేమానికి సంకేతం అన్నారు. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం ఏమైనా ఉంటే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి ఫోన్ చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల చెందిన అధికారులు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినీ ,విద్యార్థులకు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి వాటర్ బాటిల్ మరియు జ్యూస్ డబ్బాలు అందజేశారు. అనంతరం పటేల్ విగ్రహానికిఎమ్మెల్యే పూలమాలవేసినివాళులర్పించారు.

# భూకబ్జాలు చెయ్యాల్సిన ఖర్మ.. ఎర్రకోట కుటుంబానికి లేదు

★నిరూపిస్తే రాజకీయాలకు దూరం
★బుట్టా కులుంబం అసత్య ఆరోపణలు మానుకోవాలి
★మాజీ ఎంపి బుట్టా విజ్ఞతకే వదిలేస్తాం .. ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు పట్టణ శివారులో సర్వేనెంబర్ 171 ఏ, 171 బి నందు ఉన్న 2. 87 ఎకరాల భూమిని ఎర్రకోట కులుంబం కబ్జా చేయింయిందని కర్నూలు మాజీ ఎంపి కుటుంబం ఆరోపణల్లో సత్యం లేదని అది నిరూపిస్తే శాస్వతంగా ఎర్రకోట కుటుంబం రాజకీయ సన్యాసం తీసుకుంటుందని వైకాపా రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. తన కుటుంబంపై మాజీ ఎంపి కావాలనే బురద జల్లుతున్నారని మంది చెప్పిన మాటలకు బుట్టా కులుంబం ఇలా చెయ్యడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం అన్నారు. మంగళవారం ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1996 ఏడాదిలోనే 171 సర్వే నెంర్ 171 ఏ, 171 బిలుగా సబ్‌డివిజన్లు చేసిన మాట రెవిన్యూ నివేదికల్లో ఉంటాయి చూసుకోవాలన్నారు. ఇందులో 171 బి నందు 72 సెంట్లు బిసి కులాలతో పాటు బ్రాహ్మనుల స్మశాన వాటికకు కేటాయింపులు జిల్లా, డివిజన్ రెవిన్యూ అధికారులు చేపట్టిన వాస్తవిక విషయాలు వారు తెలుసుకోవాలన్నారు. 33 సెంట్లు విద్యుత్ సబ్‌స్టేసన్‌కు కేటాయించారన్నారు. మరో 72 సెంట్లు సీతారామాంజినేయ దేవాలయం, వికలాంగుల కోసం, మైనార్టీ కాలనీకి వెళ్లే దారికి కేటాయింపులు అయ్యాయని తెలిపారు. సర్వే నెంబర్ 171 ఏ నందు గల భూమిలో 66 సెంట్లు గంగ మ్మ కొనుగోలు చెయ్యగా తన కుమారుడు రామలింగప్పకు సదరు భూమిని రాసిచ్చిన గంగమ్మ తదుపరి ఆస్తి ఈసుకున్న రామలింగప్ప తన ముగ్గురు కుమారులకు రమేష్, శంకర్, నాగేష్‌లకు విభాగాలను చేసిన విషయం కూడా రెవిన్యూ రికార్డుల్లో ఉంటుందన్నారు. ఇందులో 50 సెంట్లు భూమిని మైనార్టీ వ్యక్తులు, మరో 16 సెంట్లు భూమిని కుమ్మరి వెంకటేష్ కొన్న విషయాలు తెలుసుకోవాలన్నారు. ఇలా భూమి అనేక చేతులు మారాక ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి కేవలం 25 సెంట్లు కొనుగోలు చేసి రిజిష్టారు చేయించుకున్న మాల వాస్తవం అని వెల్లడించారు. ఇలాంటి విషయాలు తెలుసుకోకుండా అవాస్తవాలు వెల్లడించిన బుట్టా రేణుక కుటుంబం విజ్ఞతకు ఎర్రకోట కుటుంబం వదిలేస్తుందన్నారు. స్మశానాలు కబ్జా చెయ్యాల్సిన కర్మ మాకు పట్టలేదన్నారు. ఇలాంటి ఆలోచన వచ్చుంటే నాలుగు సార్లు ఎమ్మెల్యే అయిన మా తండ్రి చాటున ఎమ్మిగనూరులో అంతా కబ్జాలు ఉండేవని అఆంటి నీచపు పనులు చెయ్యలేదు కనుకనే ఎర్రకోట కుటుంబంపై ఎమ్మిగనూరు ప్రజలకు విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు గోవర్ధనగిరి విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా, రావులపాలెం పట్టణంలో ఈనెల 27వ తేది నుండి 29వ తేది వరకు అంతర్ జిల్లాల సీనియర్ నెట్‌బాల్ పోటీలలో పాల్గొనే కర్నూలు జిల్లా జట్టుకు గోవర్ధనగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు వంశీ, గంబీర్‌లు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం జంబులన్న మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదిన కర్నూలు కేంద్రంగా నిర్వహించిన జిల్లాస్థాయి నెట్‌బాల్ పోటీలలో ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. రావులపాలెంలో ఈనెల 27వ తేది నుండి 29వ తేది వరకు జరగబోయే రాష్ట్రస్థాయి సీనియర్ నెట్‌బాల్ పోటీల్లో అద్భుతమైన క్రీడా నైపుణ్యం ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా రాణించాలని కోరారు. క్రీడాకారుల ఎంపికకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు వంశీకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాత ప్రభుత్వ ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం

**డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల**



**డోన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పాతపేటలో ఉన్నటువంటి పాత ప్రభుత్వ ఆసుపత్రిని రాబోయే రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక 9వ వార్డులో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో ముఖాముఖీ నిర్వహించి, త్రాగునీరు, సిసి రోడ్లు, పారిశుద్యం, విద్యుత్, సంక్షేమ పథకాలు వంటి అనేక అంశాలపై ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలనుశ్రద్ధగా విని పరిష్కారించాలని ఆదేశించారు.

# క్రీడల్లో శాంతినికేతన్ విద్యార్థుల అద్భుత ప్రతిభ

**-సత్తా చాటిన శాంతినికేతన్ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం**
**-చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం**
**-విద్యార్థుల కోసం త్వరలోనే జాతీయ స్థాయి ప్రో**
**-కబడ్డీ తరహా మైదానాన్ని ఏర్పాటు చేస్తాం: శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థలు అధినేత సుధాకర్**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** స్థానిక క్రాంతి నగర్‌లోని శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఈ నెల 19 నుంచి 21 వరకు శ్రీ మహంకాళి హనుమాన్ వ్యాయామ చరక్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యా సంస్థల అధినేత సూర్యదేవర సుధాకర్ విద్యార్థులను అభినందించారు. చెస్, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ విభాగాల్లో విద్యార్థులు పోరాట పటిమ కనబరిచారని సుధాకర్‌కొనియాడారు. వాలీబాల్ పోటీలలో జూనియర్, సీనియర్ విభాగాల్లో విన్నర్స్, రన్నర్స్ స్థానాలను కైవసం చేసుకున్నారు. చెస్ పోటీలలో టాప్–10లో ఏడుగురు విద్యార్థులు నిలిచి సత్తా చాటారు. షాట్‌పుట్ లో ప్రథమ స్థానాన్ని సాధించారు. కబడ్డీ లో రన్నర్స్‌గానిలిచారు. ఈ సందర్భంగా స్కూల్ ఛైర్మెన్ సుధాకర్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని, విద్యార్థులకోసంత్వరలోనే జాతీయ స్థాయి ప్రో–కబడ్డీ తరహా మైదానాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. శిక్షణ ఇచ్చిన పీఈటీలు అజయ్, మస్తాన్, జానీ, మధులను ఈ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు సమస్యల వెల్లువ

**– కలెక్టర్‌కు సైతం తప్పని రైల్వేగేటు సమస్య**
**– రైల్వేగేటు సమస్యను పరిష్కరించాలంటూ గ్రామస్తులు మొర..**

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో ప్రజలు తమ సమస్యలపై కలెక్టర్‌కు వెల్లడించడం జరిగింది. మంగళవారం కలెక్టర్ సిరి కోసిగిలో పర్యటించడంపై విషయం తెలుసుకున్న ప్రజలు గ్రామంలో నెలకొని ఉన్న సమ్యలను ఆమె దృష్టికి తీసుకెళ్ళారు. గ్రామస్తులు హొళగుంద కోసిగయ్య, మల్లికార్జున, వీరేష్, బిటి వీరేష్‌తోపాటు మరికొంతమంది గ్రామస్తులు రైల్వేగేటు సమస్య చాలా ఎక్కువగా ఉందన్నారు. ఈ రైల్వేగేటు వల్ల గర్భవతులకు, ప్రమాదవశాత్తు ఏదైన జరిగిన వ్యక్తులకు చికిత్సకోసం ఆసుపత్రికి తరలించే సమయంలో గేటు పడడం జగుతుందన్నారు. గేటు వేయడం వల్ల 20 నుంచి 30నిమిషాల వరకు సమయం పట్టడంతో గర్భవతులు ప్రమాదవశాత్తుకుగురైన వ్యక్తుల పరిస్థితి వర్ణాతీతమని ఆమె ముందు వాపోయారు. కొన్ని సందర్భాలలో గర్భవతులను అవతలి గేటు నుండి ఇవతల గేటుకు మోసుకొని వెళ్ళి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చడం జరిందని ఆమె దృష్టికి తీసుకెళ్ళారు. ఆమె స్పందిస్తూ రైల్వేగేటు సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. అలాగే నెదర్లాండ్ స్కీం నుండి రావల్సిన త్రాగునీరు సరఫరా కావడం లేదని ఉప్పునీళ్ళే తాగడానికి పంపిణీచేస్తున్నారని గ్రామస్తులు హొళగుంద కోసిగయ్య కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాదాపు నెలలు కావస్తున్నా మంచినీరు సరఫరా కావడం లేదన్నారు. త్రాగునీరు, రోడ్లు, కాలనీలు ఏర్పాట్లు చేయాలని 9వ వార్డు కాలనీ మహిళలు విన్నవించుకోవడం జరిగింది. అయితే నేలకోసిగి జగనన్న కాలనీ లేఔట్‌ను పరిశీలించుకొని తిరిగి రైల్వే గేటుమీదుగా వెళుతుండగా రైల్వేగేటు వేయడంతో దాదాపుగా 15 నిమిషాల వరకు కలెక్టర్ అవతలివైపు ఆగిపోవడం జరిగింది. దీనితో రైల్వేగేటు సమస్య కలెక్టర్‌కు కూడా తప్పలేదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఈ సమస్యపై తహశీల్దార్ వేణుగోపాల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది.



రైల్వేగేటు దగ్గర నిలిచిపోయిన కలెక్టర్ వాహనం

# ఇంటింటికెళ్ళి చెత్తను సేకరించాలి

**– హౌసింగ్ లే ఔట్లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి**
**– ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు రాకూడదు..**
**– పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ – జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి**



లే అవుట్ ప్లాట్లపై వివరాలను తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో తప్పనిసరిగా ఇంటింటికెళ్ళి చెత్తను సేకరించాలని జిల్లా కలెక్టర్ సిరి అధికారులకు సూచించారు. మంగళవారం మంత్రాలయం మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా రామచంద్ర నగర్ కాలనీలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి విద్యుత్ దీపాల సదుపాయాలపై కాలనీ వాసులతో ఆరా తీశారు. అనంతరం హౌసింగ్ లే ఔట్‌ను పరిశీలించి లబ్దిదారులతో కలెక్టర్ సంభాషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రామచంద్ర నగర్ కాలనీ వాసులతో మాట్లాడుతూ, ఇంటింటికెళ్ళి చెత్త సేకరిస్తున్నారా, తాగునీటి సరఫరా ఏల ఉంది, వీధి దీపాలు ఉన్నాయా అని కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు తెల్లవారుజామునే ఇంటింటికి వచ్చి పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరిస్తున్నారని, తడి పొడి చెత్త వేరు చేసి వారికి అందిస్తున్నామని, అదేవిధంగా తాగునీటి సమస్య, వీధి దీపాల సమస్యలు లేవని కాలనీ వాసులు కలెక్టర్‌కు తెలియజేశారు. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేయించాలని కాలనీ వాసులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న హౌసింగ్‌లో లే అవుట్‌ను పరిశీలిస్తూ, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లే అవుట్‌లో నివాసం ఉన్న వారిని ఆరాతీశారు. తాగునీటి సమస్య ఉందని, స్ట్రీట్ లైట్, రోడ్డు వేయించాలని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. రెండురోజుల్లోస్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిపిఓను హౌసింగ్ లే అవుట్‌లలో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ పిడిని ఆదేశించారు.

**పాజిటివ్ పర్సెప్షన్ హౌసింగ్ అంశంపై ప్రజల నుండి పాజిటివ్ ఫిడ్ బ్యాకు రావాలి :** హౌసింగ్ అంశంపై ప్రజల నుంచి పాజిటివ్ ఫీడ్ బ్యాక్ రావాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజనీర్‌లను, ఎంపిడిఓను ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ నిర్వహిస్తున్న రిజిష్టర్‌ను కలెక్టర్ పరిశీలించి నమోదు అంశంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి, మంత్రాలయం నియోజకవర్గ మండల స్పెషల్ అధికారి, డిపిఓ భాస్కర్, ఆదోని ఆర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారిణి వసుంధర దేవి, మంత్రాలయం తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ నూర్జహాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను నిర్వహించారు. ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు మంత్రికి తమ సమస్యలు విన్నవించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు.




# వైభవంగా శ్రీ సుంకులమ్మ,శ్రీ కర్రెలమ్మల జాతర



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అమకతాడు గ్రామంలో వెలిసిన శ్రీ సుంకులమ్మ,శ్రీ కర్రెమ్మల జాతర వైభవంగా నిర్వహించారు. ముందుగా సోమవారం ఉదయం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. మంగళవారం ఉదయం నుండి బక్తాదులు పెద్ద త్తున తరలివచ్చి అమ్మవార్లకు బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. జాతర కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## టిడిపి పార్టీకి సంబంధం లేదనడానికి మీరెవరు..కదిరికోట ఆదెన్న



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** కదిరికోట ఆదెన్న అను నాకు తెలుగుదేశం పార్టీతో సంబంధం లేదని ఎమ్మిగనూరు పట్టణ టిడిపి నాయకులు పత్రికా ప్రకటన ఇవ్వడం సరికాదని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 మార్చి నెలలో మాజీ కేంద్రమంత్రి , ప్రస్తుత డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని చేరడం జరిగిందన్నారు. నాకు తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం కలిగి ఉన్నానని పేర్కొన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు అక్రమ కేసులో అరెస్ట్ అయ్యి 52 రోజులు జైలు కెళ్ళినప్పుడు జరిగిన నిరసన కార్యక్రమాలలో నేను పాల్గొనడం జరిగిందన్నారు. పోలీస్ కేసులు కూడా నాపై పెట్టడం జరిగింది. నేను ప్రస్తుతం మా నాయకుడు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రధాన అనుచరుడుగా కొనసాగుతున్నాను. నేను టిడిపి నాయకుడినే, ధైర్యం ఉంటే అధిష్టానంతో మాట్లాడి నా సభ్యత్వాన్ని రద్దు చేయించగలరా అని సవాల్ విసిరారు. నాపై లేనిపోని ఆరోపణలు చేస్తూ పార్టీతో సంబంధం లేదని దుష్ప్రచారానికి పాల్పడితే పార్టీ అధినేతకు ఫిర్యాదు చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# కులాలు, మతాల కంటే ప్రజల క్షేమమే ప్రధానం

**:– రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపి టీజీ.వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కుల, మతాలు తమకు తెలియవని ప్రజల క్షేమమే ప్రధాన ధ్యేయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మంగళవారం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో ఎస్‌సి, ఎస్‌టి ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు రెడ్డిపోగు రాజ్ కుమార్ ఆద్వర్యంలో జరిగిన క్రీస్తు జయంతి వేడుకలకు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు రెడ్డిపోగు రాజ్ కుమార్, ఏపిఎస్‌పి బెటాలియన్ డిఎస్పీ మహబూబ్ బాషా, దైవ ప్రసంగీకులు బిఏ ప్రసాదరావు, గుడిపల్లి సురేంద్ర, రోషి గారి ప్రకాశ మాదిగ, నాయకల్లు సోమసుందరంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ముందస్తు క్రిస్మస్ వేడుకల పండుగ ప్రారంభం కావడం అభినందనీయమన్నారు. ప్రతి ఏడాది అంబేద్కర్ భవన్‌లో క్రీస్తు జయంతి వేడుకలను నిర్వహిస్తున్న రాజ్ కుమార్‌ను అభినందించారు. నగరంలో కుల, మతాలకు అతీతంగా అందరిని సమాన దృష్టితో చూస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు తమను కొన్ని సామాజిక వర్గాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని, అలాంటి వారిని ప్రజలు పట్టించుకోవద్దని సూచించారు. అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ భవన్‌తో పాటు పలు ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను చేపట్టాలని వివరించారు.

## జాతీయ కబడ్డీ పోటీలకు రామకృష్ణా కళాశాల విద్యార్థిని ఎంపిక



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రామకృష్ణా డిగ్రీ కళాశాలలో బిఎస్‌సి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దూదేకుల హాసిని విశాఖ పట్టణం గాజువాకలో నిర్వహించిన స్టేట్ మీట్‌లో చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మెన్ రామకృష్ణా రెడ్డి తెలిపారు. ఈ నెల 25 నుంచి 28 తేదీలలో జాతీయ కబడ్డీ పోటీలు పశ్చిమ బెంగాల్‌లో నిర్వహిస్తారని తెలిపారు. హాసిని జాతీయ పోటీలకు ఎంపిక కావడం క్రీడపై నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. చక్కటి ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా హాసినిని అభినందించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ సుబ్రమణ్యంనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆట వస్తువుల కొరకు రూ.50 వేలు విరాళం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** స్థానిక ఈపూరి శేషయ్య శెట్టి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఆట వస్తువుల నిమిత్తం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తనవంతు ప్రోత్సాహంగా రూ.50 వేలు నగదు ప్రిన్సిపల్‌కు అందజేశారు. విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు తానంరెడ్డి సుహాసిని మాట్లాడుతూ యువత మానసిక ధృఢత్వంతో పాటు శారీరక ధృఢత్వంగా ఉండటం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ సందీప్, కళాశాల ప్రిన్సిపల్ శైలేంద్ర కుమార్, రామమద్దయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్‌పాలిటీ

## భారత రాష్ట్రపతి -మహాభియోగ తీర్మానం

(గత సంచిక తరువాయి...)

- రాష్ట్రపతి పునఃనిర్వచనానికి (re-election) అర్హుడు. భారత దేశంలో రాష్ట్రపతిఎన్ని సార్లు కావాలంటే అన్నిసార్లు ఎన్నిక కావచ్చు.
- అమెరికాలో, ఒక వ్యక్తి గరిష్టంగా రెండు సార్లు మాత్రమే అధ్యక్షుడిగా ఎన్నిక కావచ్చు.

**రాష్ట్రపతిని అవిశ్వాసం ద్వారా తొలగించడం** (Impeachment of President)

- 61 (1) రాష్ట్రపతిని రాజ్యాంగ ఉల్లంఘన (Violation of the Constitution) కారణంగా మాత్రమే మహాభియోగ తీర్మానం ద్వారా తొలగించవచ్చు.
- రాజ్యాంగంలో 'Violation of the Constitution' అంటే ఏమిటో స్పష్టంగా నిర్వచించలేదు.

**మహాభియోగ తీర్మానం ప్రక్రియ:**

1. లోక్‌సభ లేదా రాజ్యసభ ఏ సభైనా అభియోగాలు ప్రారంభించవచ్చు.
2. ఆ అభియోగ ప్రతిపాదనపై ఆ సభలోని 1/4 వంతు సభ్యులు సంతకం చేయాలి.
3. రాష్ట్రపతికి 14 రోజుల నోటీసు ఇవ్వాలి.
4. ఆ తర్వాత సభలో మొత్తం సభ్యుల 2/3 మెజారిటీతో తీర్మానం ఆమోదించాలి.
5. తర్వాత అది ఇతర సభకు పంపబడుతుంది.
6. రెండవ సభ ఆ అభియోగాలను విచారిస్తుంది.

- విచారణలో రాష్ట్రపతికి వాదించడానికి, న్యాయ వాదితో ప్రాతినిధ్యం పొందడానికి హక్కు ఉంది.

7. రెండవ సభ కూడా మొత్తం సభ్యుల 2/3 మెజారిటీతో తీర్మానం ఆమోదిస్తే రాష్ట్రపతి వెంటనే పదవి నుండి తొలగించబడతాడు.

- ఏదేనీ ఒక సభలో మహాభియోగ తీర్మానం ఆమోదించబడి రెండవ సభలో తిరస్కరించబడితే ఆ తీర్మానం తిరస్కరించబడినట్టు భావించాలి. ఉభయ సభల సంయుక్త సమావేశానికి అవకాశంలేదు.
- మహాభియోగ తీర్మానమును ప్రక్రియ పాక్షిక న్యాయ ప్రక్రియగా (Quasi Judicisl) పేర్కొనవచ్చు. దీనిని అమెరికా రాజ్యాంగం నుంచి గ్రహించారు.

**ముఖ్య విషయాలు:**

- 




రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనని నామినేటెడ్ మెంబర్లు (నియమిత సభ్యులు) మహాభియోగ తీర్మానం లో పాల్గొనవచ్చు.

- రాష్ట్రపతి ఎన్నికలో పాల్గొనే రాష్ట్ర శాసనసభ సభ్యులు (MLAs) మహాభియోగ తీర్మానం పాల్గొనలేరు.
- ఇప్పటి వరకు ఏ భారత రాష్ట్రపతినీ మహాభియోగ తీర్మానం ద్వారా తొలగించలేదు.

(1971లో వి.వి.గిరి పై ప్రవేశపెట్టాలని ప్రయత్నించి నప్పటికీ తరువాత ఉపసంహరించు కున్నారు)

**రాష్ట్రపతి పదవి ఖాళీ అయ్యే పరిస్థితులు** (Vacancy in Presidents Office)

**రాష్ట్రపతి పదవి క్రింది పరిస్థితుల్లో ఖాళీ అవుతుంది:**

1. 5 సంవత్సరాల పదవీకాలం ముగిసినప్పుడు.
2. రాజీనామా చేసినప్పుడు.
3. ఇంపీచ్‌మెంట్ ద్వారా తొలగించినప్పుడు.
4. మరణం జరిగినప్పుడు.
5. ఇతర కారణాలు

ఉదా: ఎన్నిక చెల్లదు అని సుప్రీం కోర్టు ప్రకటించి నప్పుడు, లేదా పదవికి అనర్హత ఏర్పడినప్పుడు.

పదవి ఖాళీ అయినప్పుడు ఎన్నికల నియమాలు

1. పదవీకాలం ముగిసే ముందు

- ప్రస్తుత రాష్ట్రపతి పదవీకాలం ముగిసే ముందు, కొత్త రాష్ట్రపతి ఎన్నిక కచ్చితంగా జరగాలి.
- ఏదైనా కారణంగా ఎన్నిక ఆలస్యమైతే - ప్రస్తుత రాష్ట్రపతి తన వారసుడు బాధ్యతలు స్వీకరించే వరకు పదవిలో కొనసాగుతాడు.
- ఈ సందర్భంలో ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా పనిచేయరు.

2. మరణం, రాజీనామా, ఇంపీచ్‌మెంట్ వంటి అకస్మాత్తు ఖాళీలు

- ఖాళీ అయిన తేదీ నుంచి 6 నెలల్లోపే కొత్త రాష్ట్రపతి ఎన్నిక జరగాలి.
- కొత్త రాష్ట్రపతి పదవిలోకి వచ్చిన తర్వాత, ఆయన పూర్తి 5 సంవత్సరాల పదవీకాలం కొనసాగుతుంది.

**రాష్ట్రపతి గైర్హాజరు / అసమర్థతలో అధికార నిర్వాహణ**

1. రాష్ట్రపతి అకస్మాత్తుగా ఖాళీ అయితే (Resignation, Death, Removal):

- ఉపరాష్ట్రపతి కొత్త రాష్ట్రపతి ఎన్నికయ్యే వరకు Acting President గా పనిచేస్తాడు.

2. రాష్ట్రపతి తాత్కాలికంగా తన విధులు నిర్వర్తించలేని పరిస్థితిలో (illness/absence) ఆయన విధులు నిర్వహిస్తాడు.

4. ఉపరాష్ట్రపతి కూడా అందుబాటులో లేకపోతే, భారత ప్రధాన న్యాయమూర్తి (CJI) లేక ఆయన కూడా లేకపోతే, సుప్రీం కోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తి రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు.

- భారత తాత్కాలిక రాష్ట్రపతిగా వ్యవహరించిన మొదటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా



సత్య ఇర్గదిండ్ల
SATYA SIR APP
9177323403

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గత సంచిక తరువాయి...)

**కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం - ప్రయోజనాలు :**

- కెసిసి పథకం రైతులకు అధికారిక ఋణాన్ని అందించడం ద్వారా అధిక వడ్డీ రేట్లను వసూలు చేసే అనధికారిక వడ్డీ వ్యాపారులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.
- కెసిసి పథకం గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలను ఉత్తేజపరుస్తుంది. మరియు వ్యవసాయక పద్ధతులను ఆధునికీకరించడంలో ఉత్పత్తి, ఉత్పాదకతను మెరుగుపరచడం, రైతుల ఆదాయాన్ని పెంచడం స్థూలంగా వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.
- కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ కార్యకలాపాలకు సకాలంలో తగిన ఋణాన్ని అందిస్తుంది.
- రైతులకు అవసరమైన నిధులను వారికి అత్యంత అవసరమైనపుడు అంటే పంటకు సంబంధించిన విత్తనాలు, పంటసాగు, పంటకోత మరియు పంటల మార్కెటింగ్ సమయంలో అవసరమైన విత్త సహాయాన్ని అందిస్తుంది.
- కెసిసి పథకంలో రైతులు తమ ఖాతా నుండి మంజూరైన క్రెడిట్ పరిమితి వరకు తమ అవసరాల నిమిత్తం అనేకమార్లు విత్ డ్రా చేసుకోవచ్చు.

ఈ పథకం ద్వారా ప్రభుత్వం తరచుగా అర్హులైన




రైతులకు వడ్డీ రాయితీని అందజేస్తుంది. ఇది రుణం తీసుకునే ఖర్చును తగ్గిస్తుంది.

- కెసిసి పథకం అనువైన రీపేమెంట్ ఎంపికను అందిస్తుంది.
- కెసిసి పథకం పంటలు, పశువులు, మరియు ఇతర ఆస్తులకు బీమా సౌకర్యాన్ని అందిస్తుంది.
- కెసిసి పథకం డిజిటలైజేషన్ మరియు సాంకేతికతతో అనుసంధానించబడుతుంది.
- కెసిసి పథకంలో పంటలసాగుతో పాటు పశుపోషణ, కోళ్ళ పెంపకం, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ మరియు ఇతర అనుబంధ కార్యకలాపాలకు తగిన నిధులను ఉపయోగించవచ్చు.

**కెసిసి యొక్క విషయాలు :**

- 2020 జూన్ నాటికి దేశవ్యాప్తంగా స్పెషల్ కెసిసి కోసం సుమారు 25 లక్షల దరఖాస్తులు మంజూరు చేయబడ్డాయి.
- 2021 మార్చి నాటికి 19,500 కోట్లను 9.75 కోట్ల కంటే ఎక్కువమంది లబ్ధిదారులకు నిధులు బదిలీ చేసింది.
- ఆత్మ నిర్భర్ భారత్ ప్యాకేజీలో భాగంగా ప్రభుత్వం 2.5 కోట్ల మంది రైతులకు కెసిసి పథకం క్రింద ప్రత్యేక సంతృప్త డ్రైవ్ ద్వారా 2 లక్షల కోట్లు మంజూరు చేసారు.
- సమిష్టి ప్రయత్నాల ఫలితంగా కెసిసి పథకం క్రింద 1.5 కోట్ల కంటే ఎక్కువ మంది రైతుల మైలురాయిని దాటి 1.35 లక్షల కోట్ల నిధులను మంజూరు చేయడం.

**లోపాలు :**

- కెసిసి పథకంలో పరపతి తరచుగా ఆర్థికంగా బాగా ఉన్న వ్యక్తులకే బదిలీ చేయడం.
- ఈ పథకం నిధులు వ్యవసాయేతర వినియోగానికి (రియల్ ఎస్టేట్, వాహనాల కొనుగోలు, విదేశాలలో పిల్లల ఉన్నత విద్య) మళ్ళించడం.
- అధిక ఋణాన్ని పొందేందుకు భూమి పరిమాణం పెంచబడుతుంది.
- మనీ లాండరింగ్ కోసం కెసిసి మార్గాన్ని ఉపయోగించడం.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

### రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

సూర్య



# అహోబిలం పీహెచ్సీ పరిధిలో పల్స్ పోలియో నూరు శాతం పూర్తి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నూరు శాతం పల్స్ పోలియో పూర్తి అయిందని పి. హెచ్.సి వైద్యాధికారిని స్వాతి తెలిపారు. మంగళవారం ఆమె ఓబులంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సంచార చికిత్స కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతి మాట్లాడుతూ వైద్యాధికారి లిఖిత్ రెడ్డితో కలిసి అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. అహోబిలం పిహెచ్సి పరిధిలోని 12 గ్రామాలలో, 21 పోలియో చుక్కల కేంద్రాలలో, ట్రాన్సిస్ట్ పాయింట్లు, మొబైల్ టీమ్స్ మరియు మూడు రూట్ల సూపర్ వైజర్స్ ద్వారా మొత్తం 2793 మంది 0–5 చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని 100% పూర్తయినట్లుగా ఆమె తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 0–5 సం. ల చిన్నారులు 2746 లక్ష్యం కాగా, 2793 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 100% లక్ష్యాన్ని పూర్తి చేసామన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం ఇంటింటి సర్వే పర్యవేక్షణ లో భాగంగా తనతోపాటుడిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ, ఓబుళంపల్లె గ్రామం ఆశాకార్యకర్తలు,అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది సర్వే చేసిన ఇండ్లనుసందర్శించి, 0–5 సం. చిన్నారుల వివరాలు,ఆదివారంపోలియోచుక్కలు వేసిన చిన్నారుల వివరాలు పరిశీలించడం జరిగిందన్నారు. 100% విజయవంతంచేసిన అధికారులకు, సూపర్ వైజర్స్కు, ఆరోగ్య సిబ్బందికి, అంగన్వాడీ కార్యకర్తలకు, వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు.



# వసుధా ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** వసుధా ఫౌండేషన్ వ్యవస్థాపక అద్యక్షులు మంతెన వెంకటరామరాజు సౌజన్యంతో నంద్యాల జిల్లాలోని 6మంది అనారోగ్యానికి గురై ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటూ ఆర్థికపరమైన ఇబ్బంది ఉన్న వారికి రూ.54వేల విలువ చేసే చెక్కులను ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అద్యక్షులు నంద్యాల జిల్లా వాణిజ్య విభాగాల అద్యక్షులు టంగుటూరి శీనయ్య చేతులమీదుగా పంపిణీ చేశారు. బనగానపల్లె మండలం పాతపాడు గ్రామానికి చెందిన లింగాల కిశోర్‌కు రూ.10వేల రూపాయలు భరత్ కిశోర్ రూ.5వేల రూపాయలు, వి. రత్నం రూ.10వేలు, ఈసరి సంజమ్మ రూ.3వేలు, సంజామల మండలానికి చెందిన హజరత్‌కు రూ.7వేలు, ప్యాపిలి మండలానికి చెందిన సంపంగి వెంకటేశ్వర్లు రూ.15వేలు విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, టీచర్ నాగరాజు, ప్రతాప్, కోడినాగేష్‌బాబులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# సీనియర్ నేతలు చేసిన అభివృద్ధిలోనే "ఎమ్మిగనూరు"..!!

★యవనాయకులు చేసిందేమి లేదని ధరణిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

★ఆదోని కేంద్రంగా జిల్లా ప్రకటించాలి

★ఆదోని జిల్లా అయిన కూడా అభివృద్ధి ఎమ్మిగనూరుదే

★స్వార్థరాజకీయాలు చేయడానికి రాంపురంరెడ్డి సోదరులు సిద్ధంగా లేరు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు అభివృద్ధిలో కీలకంగా పని చేసింది ఉమ్మడి ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని సీనియర్ నేతలు తప్ప యువనేతలతో ఏ ఒక్క అభివృద్ధి ఎమ్మిగనూరులో జరిగింది లేదని వైకాపా యువజన నాయకులు మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి తనయుడు వై. ధరణిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఎమ్మిగనూరులో ఆదోని జిల్లా మద్దతుగా జరుగుతున్న జేఏసి చేపట్టిన నిరవదిక దీక్షలో ఆయన పాల్గొని ఆదోని జల్లా చెయ్యాలన్న మద్దతుదారులకు సంఘీభావం తెలిపారు. అంతకు ముందు నందవరం మండలం ముగతి ప్రదాన కూడలి నుండి తన అనుచరగనంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్ విగ్రమం వరకు ర్యాలితో వచ్చారు. ఈ సందర్భంగా అయన నిరవదిక దీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇక్కడున్న రాజకీయ నాయకులు స్వార్థం వీడి ఆదోని జిల్లాకు మద్దతు పలకాలని సూచించారు. ఎవరి స్వార్థం వారిదే అయితే ఎమ్మిగనూరు, పత్తికొండ, మంత్రాలయం , ఆలూరు నాయకులు కూడా జిల్లా కేద్రం చెయ్యాలని ఆయా ప్రాంతాలనే కొరచ్చు అన్నారు. ఆదోని జిల్లా అయినా కూడా అన్ని వనరులు ఉన్న ఎమ్మిగనూరు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆదోనిలో జిల్లా కార్యాలయాలకు అన్ని వసతుల కల్పన ఉన్న నేపద్యంలో ఆదోని జిల్లా చేసుకోవడం పప్పిపప్రాంత నేతలకు ఉన్న ప్రదాన సంకల్పం అన్నారు. ఎమ్మిగనూరు సీనియర్ నేతలతో ఎంతో అభివృద్ధి చెంది వనరులు ఉన్న నేపద్యంలో ఆదోనిలో ఉండే అధికారులు పైతం ఎమ్మిగనూరులో ఉండే అవకాశాలు మెండుగానే ఉంటాయన్నారు. ఇది దృష్టిలో ఉంచుకుని ఆదోని జిల్లాపై తలోమాట మాట్లాడకుండా ఉమ్మడి పోరాటాలతో ఆదోనిజిల్లా చేసుకోవ డంపైనే ప్రాంత రాజకీయనాయకులు నిస్వార్థంగా ముందుకు రావాలన్నారు. ఎమ్మిగనూరు ఉమ్మడి నియోజకవర్గం ఉన్న రోజుల్లోనే సీనియర్ నాయకులు ఎంతగానో అభివృద్ధి చేశారని గుర్తు చేస్తూనే యువ నాయకులు ఏమాత్రం అభివృద్ధి చెయ్యలేక పోయ్యారనే వాక్యలు చేశారు. స్వార్థ రాజకీయాలు రాంపురం నేతలు ఎన్నడూ చెయ్యరని ప్రజలు గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి నేతలు పాల్గొన్నారు.



జేఏసికి మద్దతులో బాగంగా మాట్లాడుతున్న ధరణిరెడ్డి

# గొప్ప రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు..మాజీ ఎమ్మెల్సీ



పివి నరసింహరావుకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** భారత దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించిన గొప్ప రాజనీతిజ్ఞుడు మన పివి నరసింహారావు అని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. భారత మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ పివి నరసింహారావు 21వవర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పివి నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన హయాంలో భూసంస్కరణల చట్టం అమలు చేసి వందలాది ఎకరాలు కలిగివున్న భూస్వాముల నుంచి భూములను ఒకే చట్టం ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకునేటట్టు చేశారని భూస్వాముల ఆగ్రహావేశాలను లెక్కచేయకుండా భూసేకరణ చట్టం పకడ్బందీగా అమలు చేసిన ధైర్యశాలి మన పివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, కాంగ్రెస్ నాయకులు జి వెంకటస్వామి, రియాజుద్దీన్, బి సుబ్రహ్మణ్యం, మద్దిలేటి, గిరిధర్ మొదలగు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించండి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** జలదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలపాలు నిర్వహిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి, వారి ఆటలను సాగనివ్వకుండా చర్యలు తీసుకోవాలని బీజేపి మండల అధ్యక్షులు బి.దామోదర్‌నాయుడు, కేసి. మద్దిలేటి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు, బీజేపి మండల నాయకులు చక్క మద్దిలేటి, బీజేవైఎం నాయకులు సాయినాథ్‌లు అన్నారు. ఈ సందర్భంగా జలదుర్గం ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి.అనీల్‌కుమార్‌ను మంగళవారం బీజేపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.



ఎస్సై అనీల్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన బీజేపి నాయకులు

# ఎరువులు,పురుగు మందులు అధిక ధరలకు విక్రయించరాదు – ఎడిఏ

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** ఎరువుల మరియు పురుగు మందులు ఎక్కువ ధరలకు విక్రయించనచో లైసెన్సు రద్దు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కోవెలకుంట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు సుధాకర్ ఫర్టిలైజర్ షాప్ యజమానులకు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రమైన దొర్నిపాడులో పురుగు మందులు మరియు ఎరువు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపుల ముందు ధరల బోర్డు కచ్చితంగా పెట్టాలని ఆయన సూచించారు. అలాగే బిల్ బుక్‌లలో ఉన్న స్టాక్‌తో సరిచూశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు , పురుగు మందులను మాత్రమే విక్రయించాలని ఎరువుల దుకాణ యజమానులకు సూచించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారిని ప్రమీళ ఎరువుల మరియు పురుగు మందుల దుకాణాలకు ఫర్టిలైజర్ షాపులు యజమానులందరికీ యూరియా మరియు ఇతర రసాయనిక ఎరువులను ఎం.ఆర్.పి ధర కంటే ఎక్కువ ధరలకు విక్రయించరాదని అట్ల చేసిన ఎడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని అనే నోటీసును ప్రతి షాపు ముందు అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు సుధాకర్, మండల వ్యవసాయ అధికారి ప్రమీళ, ఎరువుల మరియు పురుగ మందుల దుకాణాల యజమానులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.





తనిఖీ చేసిన ఎ.డి.ఎ సుధాకర్, ఎ.ఒ ప్రమీళ

# జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు ఘన సన్మానం



రైతులను సన్మానించిన హరిసింహనాయుడు, తదితరులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంగళవారం రైతులను ఘనంగా సన్మానించడం జరిగిందని హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరిసింహనాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు మల్లెపల్లె కృష్ణ, టి.గోకులపాడు బెస్త పెద్ద అంజనప్పలను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం హరిసింహనాయుడు మాట్లాడుతూ రైతులేనిదే ప్రపంచంలోని ఏ మనిషికైన ఒక పూట గడవదని ఎన్నో వాతావరణ పరిస్థితులు మరియు ఎన్నో వ్యయప్రాయాసాలకు ఓర్చి రైతులు ఆరుగాలం కష్టించి పంటలు పండించి అందరి ఆకలి తీర్చి దైవంలా ఆదుకుంటున్నారని, కావున అలాంటి రైతులను ప్రతి ఒక్కరం గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, అంజన్న, టి.గోకులపాడు మల్లన్న, రామళ్ళకోట నాగప్ప, ఈశ్వరయ్య, వైద్యం రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కోటా వీధి రస్తా విస్తరణ పనులు చేపట్టండి

★ తరచుగా అంతరాయం కలుగుతున్న ప్రధాన రస్తా



గడిగి రుద్రగౌడ

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుంద మేజర్ గ్రామంలోని స్థానిక బస్టాండ్ నుండి వెళ్లే ప్రధాన కోటా వీధి రస్తాను విస్తరణ పనులను చేపట్టాలని ఒకటవ వార్డు సభ్యుడు గడిగి తుద్రగౌడ ప్రభుత్వాన్ని,సంబంధిత ప్రభుత్వ అధికారులను మంగళవారం కోరారు.పెరుగుతున్న జనాభా అనుగుణంగా వాహనాల సంఖ్య కూడా పెరగడంతో ఈ రస్తా ప్రతి రోజు రద్దీగా ఉంటుందన్నారు.వ్యాపార రీత్యా కారణంగా కిరాణి,బట్టల షాపులు,జూవారి షాపులు ఇతర షాపులు ఉండడంతో సరకులను దించడానికి వాహనాలు వచ్చి నిలబడితే రస్తా నుండి అటు ఇటుగా వెళ్ళడానికి వీలు ఉండదు.సరకులను కోనడానికి వచ్చిన వారు వాహనాలను రస్తాకు అడ్డదిడ్డంగా నిలపడం వల్లా రాకపోకాలకు అంతరాయం కలగుతుందన్నారు. ఆసలే ఇరుకుగా ఉన్న రస్తాలో వహానలు ఆడ్డదడ్డంగా నిలబడిపోవడంతో రస్తాలో తరుచుగా రాకపోకాలకు తీవ్ర అంతరాయం కలగుతుందని చెప్పారు.ఈ ప్రధాన సమస్యను పలుమార్లు అధికారులకు చెప్పినా ఎవరు పట్టించుకోలేదని,అధికారులకు కూడా ఈ ప్రధాన సమస్య చీమకూడా కుట్టినట్లు లేదని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఒక సారి హొళగుందను సందర్శించి రస్తాను పరిశీలించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని అయినా రస్తా విస్తరణ పనులను చేపట్టి రాకపోకాలకు అంతరాయ సమస్య ఏర్పడకుండా వెంటనే పరిష్కరించాలని రుద్రగౌడ కోరుతున్నారు.

## ఘనంగా క్రిస్మస్ హాకీ టోర్నమెంట్

**కర్నూలు స్పోర్ట్స్ మేజర్‌న్యూస్ ః** పట్టణంలోని స్థానిక ఎస్‌టిబిసి కాలేజీ గ్రౌండ్‌లో రైజింగ్ స్టార్ హాకీ క్లబ్ ఆద్వర్యంలో క్రిస్మస్ హాకీ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైజింగ్ స్టార్ హాకీ క్లబ్ చైర్మన్ సుంకన్న, ఆర్‌విపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్, డాక్టర్ తిరుపాల్ రెడ్డిలు హాజరయ్యారు. తన సొంత ఖర్చుతో వంద హాకీ స్టిక్కులను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ స్టిక్కులను త్వరలో కలెక్టర్ లేదా, డిఈఓ చేతుల మీదుగా ప్రభుత్వ పాఠశాలలకు అందచేయనున్నట్లు తె లిపారు. అనంతరం విజేతలు, రన్నర్స్ జట్లకు రైజింగ్ స్టార్ హాకీ క్లబ్ చైర్మన్ సుంకన్న కప్పులు అందచేశారు. ఈ కార్యక్రమంలో రైజింగ్ స్టార్ హాకీ క్లబ్ సెక్రటరీ రాము, ప్రెసిడెంట్ భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల జనబాట..

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది మంగళవారం జనబాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏడి సుబ్బన్న, ఏఈ వెంకటేశ్వర్లు, జేఈ సదానాల ఆధ్వర్యంలో గ్రామంల పర్యటిస్తూ శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాలను మార్పు చేయాలి, డిటిఆర్ దిమ్మె ఎత్తును పెంచి, దిమ్మ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులకు విన్నవించారు. గ్రామస్తులు తెలిపిన వాటికి ఎస్టిమేట్ వేసి త్వరలో పరిష్కరిస్తామని ఏడి సుబ్బన్న గ్రామస్తులకు తెలిపారు. అనంతరం గ్రామస్తులకు విద్యుత్ వినియోగంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగేశ్వర్‌రెడ్డి, రాముడు, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం | 24 డిసెంబరు 2025

# భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

★ ఆధ్యాత్మికతతో అలరారుతున్న గోదాగోకులం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** పవిత్ర ధనుర్మాసం నేపధ్యంలో కర్నూలు నగర శివార్లలో వెలసిన గోదాగోకులంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఎనిమిదవ రోజైన మంగళవారం తిరుప్పావైలోని 8వ పాశురాన్ని పారాయణ చేసి దాని భావాన్ని భక్తులకు వివరించారు. తిరుప్పావై పాశురాల ద్వారా భక్తులను శారీరకంగానే కాకుండా ఆధ్యాత్మికంగా కూడా శుద్ధి చేయడమే ధనుర్మాస కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ధనుర్మాసం పూర్తయ్యేవరకు ప్రతి రోజూ తిరుప్పావై పాశురాల పారాయణం, భావార్థ వివరణలు, అనుబంధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు గోదా గోకులంలో కొనసాగుతాయని వారు చెప్పారు.



గోదాగోకులంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# అవి మా భూములే

★ కోర్టులో కేసులకు తీర్పులు రాకముందే ఆందోళనలు
★ కబ్జాదారులుగా చిత్రీకరించే ప్రయత్నం- జనార్ధన్ ఆచారి



మాట్లాడుతున్న కె.జనార్ధన్ ఆచారి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండలం కల్లూరు సర్వేనెంబర్ 292లోని భూమి పూర్వం నుండి తమకు అనుభవ పూర్వకంగా వస్తున్నదని, దాన్ని తాము కబ్జా చేసినట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కె.జనార్ధన్ ఆచారి స్పష్టం చేశారు. తమకు చెందిన స్థలంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించుకున్న కొందరు కోర్టుల్లో కేసులు వేయడమే కాకుండా అక్కడ తీర్పులు రాకుండానే తమను భూకబ్జాదారులని ఆరోపిస్తూ క లెక్టరేట్ ముందు ధర్నాలకు దిగారని ఆయన చెప్పారు. ధర్నాలు చేయడం వెనుక తమను భయభ్రాంతులకు గురి చేయడమే కారణమని అనిపిస్తోందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. పూర్వీకుల నుండి తమకు సంక్రమించిన ఆస్తిని కాజేయాలనే ఆలోచనలతోనే ఇలా చేస్తున్నారని ఆయన చెప్పారు. 1913 సంవ త్సరానికి ముందు ఇనాం భూమిగా అహ్మద్ ఉసేన్ ఖాద్రి పేరున ఉన్న భూమిని తమ పూర్వీకులు కొనుగోలు చేశారని, ఆ తర్వాత 1914లో జిల్లా కలెక్టర్ ద్వారా కేశవాచారి పేరు మీద రైతు వారి పట్టా తీసుకున్నారని ఆయన వివరించారు. ఇప్పటికీ ఈ భూమి మా సాగులో ఉందని, ప్రస్తుతం ఉలవ పంట సాగు చేస్తున్నామని ఆయన చెప్పారు. నకిలి డాక్యుమెంట్లు సృష్టించిన వారు పొలంపై ఎలాంటి హక్కులు లేకపోయినా ప్లాట్లు కొనుగోలు చేశామంటూ కలెక్టరేట్ ముందు ధర్నా చేశారని, కోర్టు తీర్పులు రాకముందే ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారని ఆయన చెప్పారు.

# ఉపాధి హామీలో రూ.2లక్షల అవినీతి

ః- మండలంలో ఉపాధి హామీ కింద రూ. 9కోట్ల66లక్షల పని
ః- పనిచేయని వారికి పేమెంట్లు ః- రికవరీకి ఆదేశించిన అడిషనల్ పిడీ
ః- కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా సోషల్ ఆడిట్

**కోడుమూరు, మేజర్‌న్యూస్ ః** కోడుమూరు మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ. 2లక్షల అవినీతి జరిగిందని సోషల్ ఆడిట్ అధికారులు తేల్చారు. స్థానిక మం డల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సోషల్ ఆడిట్‌పై బహిరంగ విచారణ జరిగింది. ఈ సోషల్ ఆడిట్‌కు డ్వామా అడిషనల్ పిడి మాధవిలత, కోడుమూరు జడ్‌పిటిసి సభ్యులు రఘునాథరెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి షాకిన్ బేగం, పద్మావతి, స్టేట్ రిసోర్స్ పర్సన్ శాంతప్ప హాజరయ్యారు. మండలంలోని గ్రామాల వారిగా ఆడిట్ బృందం సేకరించిన ఉపాధి హామీ పని, కూలీలు, పేమెంట్ల వివరాలను బహిరంగ సభలో చదివి వినిపించారు. మండలంలో దాదాపు రూ. 9కోట్ల66లక్షల పనులు జరిగాయని అయితే కేవలం రూ. 2 లక్షలు మాత్రమే జరిగిందని ఆడిట్ అదికారులు తేల్చారు. దీనిపై కొండను తవ్వి ఎలుకను పట్టారు అన్నచందంగా ఆడిట్ అధికారులు ఆడిట్ చేశారని ప్రజలు పెదవి విరుస్తున్నారు. అయితే మండలంలోని వెంకటగిరి, ముడుమలగుర్తి గ్రామాల్లో జరిగిన ఉపాధి పనుల్లో భారీ అవినీతి జరిగిందని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామంలో లేని వారి పేర్ల మీద పనికి వెళ్లని వారి పేర్ల మీద పేమెంట్లు చేశారని అడిషనల్ పిడి మాధవి లతకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని పిడి హామీ ఇచ్చారు. కొంతమంది గ్రామస్తులు తాము పనికి వెళ్లలేదని అయినా తమకు పని చేసినట్లు అకౌంట్‌లో డబ్బులు పడ్డాయని బహిరంగ విచారణలో తెలిపారు. దీనిపై అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ఏపిఓ టెక్నికల్ అసిస్టెంట్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ మోదిన్ బాష, ఈసి ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేయాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో వివిధ పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ రాజకుమారి జిల్లా పర్యాటక అభివృద్ధి మండల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా 24పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని వాటిని అభివృద్ధి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. జిల్లాలో చాలెంజ్ బేస్ డెస్టినేషన్ కింద అహోబిలంలో రూ. 25కోట్లతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక ప్రాంతాలు, వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సెలవు దినాలలో విద్యార్థులు పర్యాటక ప్రాంతాలను సందర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈఓకు సూచించారు. అహోబిలం, శ్రీశైలం, మహానంది, బెలూం గుహలులో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అక్కడ నీటి వసతికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈసందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటికి తీసుకున్న చర్యలు, ఇంకను చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, జిల్లా టూరిజం అధికారి డీఈఓ జనార్ధన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



పర్యాటక అభివృద్ధిపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

# వంద రోజుల ప్రణాళిక పటిష్ఠంగా అమలుపర్చాలి

**– డ్రాప్ అవుట్లు ఉండకూడదు– జిల్లా కలెక్టర్**

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్ఠంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం మంత్రాలయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పదవ తరగతిలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ఆరా తీశారు. మొత్తం 918 మంది పదవ తరగతి విద్యార్తులు చదువుతుండగా, 24మంది విద్యార్థులు డ్రాప్ అవుట్ అయినట్లు ఉపాధ్యాయులు కలెక్టర్‌కు వివరించారు. వలస వెళ్లిన 24మంది విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించి వారు తప్పనిసరిగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఏలాంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత కోసం రూపొందించిన వంద రోజుల ప్రణాళిక అమలుపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని దానికి అనుగుణంగా రోజు వారి క్రమశిక్షణతో సాధన చేయాలని కలెక్టర్ సూచించారు. కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొంటూ, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థులకు ప్రేరణ కలిగించారు.

**విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం తప్పనిసరిగా అందించాలి – జిల్లా కలెక్టర్ :** విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచికరమైన, పోషక విలువలు కలిగిన మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భోజన పథకం అమలులో ఏలాంటి నిర్లక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్ట్ర్ రుచి చూసి పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా అంతే అంతే పరిమాణంలో విద్యార్థులకు భోజనాన్ని అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



**రాఘవేంద్రుని సన్నిధిలో జిల్లా కలెక్టర్ :** అశేష జనుల ఆరాధ్య దైవం శ్రీ రాఘవేంద్ర స్వామి అశేష జనుల ఆరాధ్య దైవం శ్రీ రాఘవేంద్ర స్వామిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి దర్శించుకునాక్నరు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతికి సుబుదేంద్రతీర్థులు హనుమాంతర అక్షింతలు ఇచ్చి ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజివి, మంత్రాలయం నియోజకవర్గ మండల స్పెషల్ అధికారి/డిపిఓ బాస్కర్, మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి, ఆదోని ఆర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారిణి వసుంధర దేవి, మంత్రాలయం తహశీల్దార్ రమాదేవి,ఎంపిడిఓ నూర్జహాన్, ఎంఈఓ రాగన్న, మొహినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# బుట్టా కుటుంబం వైకాపాతోనే ఉంటుంది

★ అసత్య ప్రచారాలు నమ్మకండి
★ ప్రజలకు చేస్తున్న మంచిని ఓర్వలేకనే దుష్ప్రచారాలు
★ పార్టీని వీడిన రోజే రాజకీయాలకు స్వస్తి పలుకుతా .. బుట్టారేణుక

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** బుట్టా కుటుంబం వైకాపాని వీడేప్రసక్తిలేదని, అసత్య ప్రచారాలు నమ్మకండి.. ప్రజలకు చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేని వారు మాత్రమే దుష్ప్రచారాలు చేస్తున్నారని కర్నూలు మాజీ ఎంపి బుట్టా రేణుక మండిపడ్డారు. మంగళవారం ఎమ్మిగనూరులోని తన క్యాంపు కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బుట్టా రేణుక భాజాపాలోకి పోతుంది.. జనసేనలోకి దారులు వేసుకుందని అని ఇటీవల అధికమైన పుకారుల్లో వాస్తవం లేదన్నారు. జగనన్న నాపై ఉంచిన నమ్మకానికి వైకాపాకు విదేయురాలిగా పనిచేస్తా కానీ జగనన్నను విడిచి ఏ పార్టీలోకి చేరే ప్రసక్తి లేదన్నారు. పదవి ఇచ్చినా.. పదవులు ఇవ్వకపోయినా జగనన్నతోనే మా అడుగులు ఉంటాయన్నారు. ఓ సారి తప్పు చేసి టిడిపిలోకి వెళ్లి బుద్ధివచ్చిందన్నారు దానిని ఆసరాగా చేసుకుని కొందరు ఇలాంటి పుకారులకు దారులు వెయ్యడం జరుగుతుందని తన దృష్టిలో ఉన్నట్లు వెల్లడించారు. 2019 ఏడాదిలో తిరిగి జగనన్న చెంతకు చేరిన రోజునే పదవులు ఉన్నా లేకున్నా వైకాపాలోనే ఉండాలనే గట్టి నిర్ణయంతో నిలబడ్డాను కావున జగనన్న మళ్లీ తనను గుర్తించి 2024 ఎన్నికల్లో ఎమ్మిగనూరు శాసనసభకు ఎన్నికల పోటీల్లో నిలబెట్టారన్నారు. నాడు ఓటమి చెందాక కూడా మళ్లీ జగనన్న ఆదే శాలతోనే రెండు నెలల క్రితం కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా పంపారు దానిని కూడా స్వీకరించడం జరిగిందన్నారు. కర్నూలులో త్వరలో




కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఎమ్మిగనూరు కేంద్రంగా ఇక్కడకు దగ్గర అయ్యే నియోజకవర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానన్నరు. ఒక సారి పార్టీ మారి తప్పు చేశానని గ్రహించిన మా కుటుంబం మరోమారు అలాంటి తప్పు చెయ్యదని అసత్య ప్రచారాలు చేసేవారు గుర్తుంచుకోవాలన్నారు. జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్‌ను సినిమాల్లో చూశాం తప్ప ఏనాడు నేరుగా కలిసిన దాఖలాలు లేవన్నారు. ఎవరైతే ఇటాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారు అనేది తన దృష్టికి వస్తే తానే వారికి నేరుగా ఫోన్ చేసి వారికి తన పట్ల ఉన్న వైర్యం, ఇబ్బందులను అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. తనను నమ్ముకున్న నాయకులకు కార్యకర్తలకు అండగా నిలువడం మాత్ర మానుకోన న్నారు. ఎమ్మిగనూరు ప్రజలకు సేవ చెయ్యడంలో ముందున్న కారణంగా ఇలాంటి వ్యతేరేఖమైన మాటలు ప్రజల ముందుకు తీసుకెల్తున్నారని ద్వజమెత్తారు. ఎన్నటికి జగనన్నతోనే ఉంటాం లేదా రాజకీయాలు మానుకుంటాం అన్నారు బుట్టా రేణుక .. బుట్టా నీలకంఠ, నజీర్ అహమ్మద్, శివప్రసాద్, సీనియర్ హైకోర్టు న్యాయవాధి మల్లేష్, చేనేత మల్లికార్జున, మధు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.